నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 7, డిసెంబర్ 2023 16 పేజీలు



## నేడు కొలువుదీరనున్న




# కొత్త ప్రభుత్వం

- ఉమ్మడి జిల్లాకు దక్కనున్న మంత్రి పదవులు
- ప్రజలందరికీ ఆహ్వానం
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డికి దక్కనున్న కీలక పదవులు

ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ నేడు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. సుదీర్ఘ చర్చలు, సమాలోచనలు, అభిప్రాయ సేకరణ అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, ఎఐసిసి పెద్దలు ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. పార్టీ అధిష్టానం ఆయన వైపే మొగ్గు చూపడంతో సీనియర్ నాయకులంతా అంగీకరించారు. ఒకరిద్దరు సీనియర్ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినప్పటికీ పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత పరిస్థితుల్లో రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడం సముచితమని నిర్ణయించి ఆయనను ఖరారు చేశారు. నేడు హైద్రాబాద్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

2 లో..



# నామమాత్రంగా తుఫాన్ ప్రభావం

ప్రభాతవార్త, సూర్యాపేట : మిచౌంగ్ తుఫాన్ ప్రభావం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంతగా ప్రభావం చూపలేదు. సూర్యాపేట జిల్లాలో చూపిన ప్రభావం నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అంతగా ప్రభావం లేదు. మంగళవారం సూర్యాపేట జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో జనజీవనం కొంత మేరకు స్తంభించింది. రాకపోకలకు ఇబ్బంది కలిగింది. మంగళవారం **193.8** మి.మీ వర్షపాతం సూర్యాపేట జిల్లాలో నమోదైంది.

2 లో..

అప్రమత్తమైన అధికారులు






# నేడు కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ఇరువురు సీనియర్లకు ప్రభుత్వంలో కీలక పదవులు దక్కనున్నాయి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు హుజూర్‌నగర్ నుండి గెలుపొందిన ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నల్లగొండ నుండి గెలుపొందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు మంత్రి పదవులు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్టానం వారికి మంత్రివర్గంలో చోటు ఇవ్వనున్నట్లు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఒక దశలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్లు ప్రచారం జరిగింది. పార్టీ అధిష్టానం మాత్రం ప్రస్తుత పరిస్థితుల్లో రేవంత్‌రెడ్డికే అవకాశం ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో 11 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుబి మోగించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలోని సీనియర్లకు కేబినెట్‌లో పెద్దపీట వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా సామాజిక సమీకరణల ఆధారంగా గిరిజన సామాజిక వర్గం నుండి దేవరకొండ నుండి గెలుపొందిన బాలునాయక్ కూడా మంత్రివర్గంలోకి అవకాశం ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడలో రెండు సార్లు, హుజూర్‌నగర్‌లో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒక పర్యాయం నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపిగా కూడా గెలుపొందారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీని అంటి పెట్టుకుని ఉన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ముందుకు సాగారు. కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేశారు. మంచి రాజకీయ అనుభవం కలిగిన ఉత్తమ్‌కు ప్రభుత్వంలో కీలక పదవి లభించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. నేడు జరగనున్న ప్రమాణసీ స్వీకారోత్సవంలో స్పష్టం కానుంది. అదే విధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐదవసారి నల్లగొండ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒకసారి భువనగిరి ఎంపిగా గెలుపొందారు. ఎన్నికల్లో టిపిసిసి స్టార్ క్యాంపెయినర్‌గా పనిచేశారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐటి శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి వీరిద్దరికి మంత్రి పదవులు రానున్నట్లు పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతుంది. దేవరకొండ నుండి బాలునాయక్ రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో గిరిజన సామాజిక వర్గాన్ని పరిశీలిస్తే ఆయనకు కూడా మంత్రి పదవి రావొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కీలక మంత్రి పదవులను ఇస్తే కాంగ్రెస్ పార్టీకి మరింత పూర్వ వైభవం రానుంది. ఇప్పటికే 11 స్థానాల్లో గెలుపొంది కాంగ్రెస్ కంచుకోటగా నిలుపుకున్నారు. మంత్రి పదవులు వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాను మరింత అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయి.

# నామమాత్రంగా తుఫాన్ ప్రభావం

మొదటి పేజీ తరువాయి

బుధవారం 881.5 మి.మీ వర్షపాతం నమోదైంది. అధికారులు అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపట్టారు. కళ్లాల్లో పెద్దగా ధాన్యం లేకపోవడంతో రైతులు అంతగా నష్టపోలేదు. ఐకెపి కేంద్రాల్లో కొంత ధాన్యం ఉండగా పట్టాలు కప్పి తడవకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో కం ట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫోన్ నెంబర్లు తెలియజేశారు. అత్యవసర సమయాల్లో సమాచారం కోసం కంట్రోల్ రూమ్‌లలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్లకు ఫోన్‌లు చేయాలని కలెక్టర్లు ఆదేశించారు. భారత వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో జిల్లా స్థాయిలో అధికారులంతా అప్రమత్తమయ్యారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించడంతో జాగ్రత్త పడ్డారు. సూర్యాపేట జిల్లాలో తుఫాన్ ప్రభావంతో కొంత మేరకు భూగర్భ నీటి మట్టం పెరిగింది. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు సెలవు కూడా ప్రకటించారు. నల్లగొండ, యదాద్రి భువనగిరి జిల్లాల్లో తుఫాన్ ప్రభావం అంతగా లేదని అధికారులు పేర్కొన్నారు. హైద్రాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కూడా జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక ్టర్లను ఆదేశించారు. విపత్తు నిర్వహణ శాఖ అధికారులు కూడా టెలికాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వానాకాలం వరి పంట పూర్తి స్థాయిలో ఇళ్లకు, మార్కెట్‌కు తరలించడంతో తుఫాన్‌తో అంతగా నష్టం వాటిల్లలేదు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మృతి

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 6 ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మృతి చెందిన ఘటన పట్టణంలోని హనుమాన్‌పేటలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఒన్‌టౌన్ ఎస్‌ఐ శ్రీనునాయక్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన రెమడాల వెంకటేష్(22) హనుమాన్‌పేటలోని ఓ కారు వాష్‌షోరూమ్‌లో పనిచేస్తున్నాడు. మంగళవారం నాటి ఈదురుగాలులకు షోరూమ్ ఎదుట 11 కెవి విద్యుత్ తీగ తెగిపడింది. విధులు ముగించుకొని బయటకు వస్తున్న వెంకటేష్ కాలికి తెగిపడిన విద్యుత్ తీగ తగిలిషాక్‌కు గురయ్యాడు. గమనించిన స్థానికులు మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించగా మృతి చెందాడు. వెంకటేష్ తండ్రి గురవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనునాయక్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం బుధవారం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. చేతికొచ్చిన కొడుకు మృతితో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.



## హోంగార్డుల సేవలు అభినందనీయం

–మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి

**మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** పోలీస్‌శాఖకు వెన్నుధన్నుగా హోంగార్డ్‌లు అందిస్తున్న సేవలు అభినందనీయమని మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి అన్నారు. బుధవారం హోంగార్డుల 77వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని అశాజ్యోతి మానసిక వికలాంగుల అశ్రమంలో హోంగార్డ్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు కోడిరెక్క కిరణ్‌కుమార్ అధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయగా డిఎస్‌పి వెంకటగిరి ప్రారంభించారు. అనంతరం స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, ట్రాఫిక్ ఎస్‌ఐ బండి మోహన్‌బాబుయాదవ్, బత్తుల ప్రసన్నకుమార్‌రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు వనం వెంకట్, నర్సింహ, సాయిరెడ్డి, కొండల్,మధు, వెంకన్న, గోపి, వెంకటేశ్వర్లు, బాలాజీసింగ్, నీలాల పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు బోధనలో మెలకువలను పాటించాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు నిరంతరం అభ్యసిస్తేనే విద్యార్థులకు బోధిస్తారని,తాము బోధనలో కూడా మెలకువలను పాటించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ మేధస్సుకు పదునుపెట్టి, విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయులు కేతావత్ సైదానాయక్ అన్నారు. బుధవారం దామరచర్ల, వేములపల్లి, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండలాల తెలుగుభాషా ఉపాధ్యాయుల ప్రాథమికోన్నత స్థాయి పాఠశాల సముదాయ (స్కూల్‌కాంప్లెక్స్) సమావేశాన్ని దామరచర్ల మండలంలోని దిలావర్‌పూర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్‌పర్సన్ గుడిపాటి కోటయ్య యాదవ్ మాట్లాడుతూ భాష పరిపూర్ణంగా అభ్యసించగలిగితే మిగిత విషయాలు సులభంగా నేర్చుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు ఉప్పల పద్మ, నందికొండ చంద్రయ్య, రావిరాల అంజయ్య, వివిధ మండలాల భాషా ఉపాధ్యాయులు అలుగోముల శ్రీను, గుర్రం గోపి, జానపాటి శ్రీను, భగవాన్, మధుసూదన్, లక్ష్మణ్, జానయ్య, బాబు, పద్మ, రమాజ్యోతి, రాజ్యలక్ష్మి, జ్యోతి, యుగంధర్‌రెడ్డి, నాగయ్య, చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు, రాధ, జయమ్మ,మంగ,సుశీల,రవి పాల్గొన్నారు.

## ఊరూరా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



మాడ్గులపల్లి/వేములపల్లి డిసెంబర్ 6 ప్రభాతవార్త:

రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం మాడ్గులపల్లి, వేములపల్లి మండలాల్లో ఊరూరా ఘనంగా నిర్వహించారు. బొమ్మకల్, తోపుచర్ల, కుక్కడం, వేములపల్లి, శెట్టిపాలెం, రావులపెంట, ఆమనగల్లు తదితర గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, యువజన సామాజిక సంఘాల నాయకులు అంబేద ్కర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకల్ గ్రామపంచాయతీ సర ్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్, సైదులు, పెంటయ్య, సాయికుమార్, మనోజ్, అంబేద్కర్ యూత్ సభ ్యులు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయం



వేములపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన రెమిడాల వెంకటేష్ మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో విద్యుత్‌షాక్ గురై మృతి చెందడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేష్ కుటుంబానికి పెద్ద దిక్కు కావడంతో అతని మృతితో కుటుంబం దిక్కు లేనిదైపోయింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మలపల్లి హనుమంతరెడ్డి బుధవారం వెంకటేష్ కుటుంబానికి రూ.25వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెదమాం వెంకటేష్ తదితరులున్నారు.

## టిబిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

మాడ్గులపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇన్‌చార్జీ పుల్లెంల సతీష్ ఆధ్వర్యంలో మాడ్గులపల్లి మండల కేంద్రంలో బుధవారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచాలు పేల్చి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పుల్లెంల సతీష్ మాట్లాడుతూ అట్టడుగు బడుగు బలహీన మైనార్టీ వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అంబేడ్కర్ చేసిన సేవలు ఎనలేని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాతకోటి అరుణ్, కె.ఉదయ్, నరేష్, ఉపేందర్, చినబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి





**హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 6:** హాలియా మున్సిపాలిటీలో యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్ అధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా మున్సిపాలిటీ కార్యా లయం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, వెంపటి శ్రీనివాస్, పాదిల కృష్ణ, జూపల్లి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, అన్నెపాక శ్రీనివాస్, తక్కెళ్లపల్లి సైదులు, నకిరేకంటి సైదులు, కూన్‌రెడ్డి కృష్ణా రెడ్డి, కొమ్మనబోయిన చంద్రశేఖర్‌గౌడ్, బూడిద విజయ్, యడవల్లి రంజిత్, అన్వర్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, పానుగంటి కోటయ్య, మద్దిమడుగు కిషోర్, పెదరామ నర్సయ్య, వెంకటేశ్వర్లు, లింగాల ప్రభాకర్, సింగారపు నగేష్, చందునాయక్, జూపల్లి కోటేష్, పోలే మధుసూదన్, పగిడిమర్రి కోటేష్, కొమ్ము జీవన్, గార్లపాటి మహేష్, మోటమర్రి సురేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

**మాలమహానాడు అధ్వర్యంలో:** హాలియా మున్సిపాలిటీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు అధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. ఈసందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఎన్నమల్ల సత్యం, మాల మహానాడు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జంగాల లక్ష్మి, లకుమాల మధుబాబు, చింతమల్ల పాండురంగయ్య, లకుమాల లింగయ్య, సురభి రాంబాబు, చింతమల్ల వెంకన్న, సామ కోటయ్య, సామ కోటేష్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చల్మారెడ్డిగూడెం పాఠశాలలో:** అనుముల మండలం చల్మారెడ్డిగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ 67వ వర్ధంతి ఘనం గా నిర్వహించారు. ఈసందర్బంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మ కొమ్మ రామకృష్ణ, వడ్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, యాదగిరి, కోరేపాక చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

-ఘనంగా మండలంలో 67వ వర్ధంతి వేడుకలు

-ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇంచార్జీ పోతెం సహదేవుడు

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్06,(ప్రభాతవార్త):



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పేర్ల కొండల్‌మాదిగ అధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జీ పోతెం సహదేవుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన అంబేద్కర్ చిత్ర పటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం,సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు,భారత రాజ్యాంగ శిల్పి,సంఘ సంస్కర్త మహా మేధవి అని కొనియాడారు,సమాజంలోని అంటరానితనం,కుల వివక్ష తలపై అలుపెరుగని పోరటాలు చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు,ప్రతి పౌరుడు ఆయన ఆశయ సాధన కోరకు కృషి చేయాలని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పేర్ల కొండల్ మాదిగ, ముఖ్యనేతలు యాదగిరి,మద్దిమడుగు నరేందర్, నాగరాజు, పోతెం కృష్ణయ్య, పోతెం నరెందర్, అజేయ్, నాగేష్, ప్రశాంత్, మనోహర్, బారతయ్య,తదితరులు పాల్గొన్నారు,

# ఉత్తమ్ గెలుపుకు కృషి చేసిన అజీజ్‌పాషాకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించినందుకు పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో కాలనీవాసులు 223 బూత్ ప్రజలు,నాయకులు బుధవారం టిపి సిసి జాయింట్ సెక్రటరీ అజీజ్‌పాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన అనంతరం ఆయనకు శాలువాలతో సత్ కరించారు.ఈ సందర్భంగా అజీజ్‌పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా,నల్లగొండ ఎంపిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడన్నారు.కాంగ్రెస్ పార్టీ పేర్కొన్న ఆరు గ్యారంటీలు,ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో త్వరలోనే అమలు చేయడం జరుగు తుందన్నారు.ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో మంచి శాఖను కేటాయించాలని కాంగ్రెస్ అధిష్టానంను కోరుతు న్నట్లు తెలిపారు.బూత్‌లో మంచి మెజార్టీ రావడంకోసం ఉత్తమ్ గెలుపుకోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్‌పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలు పుతున్నామన్నారు.ఈ



కార్యక్రమంలో నాయకులు చక్రాల సురేష్,వనపర్తి ఉదయ్‌వర్మ,రౌతు నరేష్,చక్రాల మీనయ్య, నాగేశ్వరరావు ,నాగమణి, శేషుకుమారి, జరీనా, మాణిక్యమ్మ, శైలజ, స్వాతి, వెంకటమ్మ, లక్ష్మి, సింగం జానయ్య, వనపర్తి హసన్, మోయిన్, వీరబాబు, సాయి, శివ, బాషా, చిన్న పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామి సన్నిధిన ఘనంగా కార్తీక దీపోత్సవం

మేళ్ళచెరువు డిసెంబర్ 6 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీగణపతిస్వామివారి ఆలయంలో,శ్రీఇష్టకామేశ్వరిసమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామివారి ఆలయంలో గణపతిస్వామివారి సన్నిధిన బుధవారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వములు, సహస్రనామ అర్చనలు,పంచామృత అభిషేకములు, హార తులు, ఆకాశ దీపోత్స వ ములు,గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో కార్తీకదీపోత్సవములు, దీపారాధనలు, విశేష కార్తీకదామోదర అబిషేకములు,అర్చనలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధన శర్మ, శివధనుంజయ శర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్ శర్మ, సురేంద్ర శర్మ, సుధాకరశర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యు లు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

త్రిపురారం,6డిసెంబర్,(ప్రభాతవార్త):



భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతీయుల పవిత్ర గ్రంథం అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమని, రాజ్యాంగ ఫలాలను పొందే వారందరూ ఆయన కల్పించిన రిజర్వేషన్లను అనుభవిస్తూ సమసమాజ స్థాపన సామాజిక న్యాయం కొరకు విద్యారంగంలో ముందుండాలన్నారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు, జయంతులు, వర్ధంతులే కాకుండా విద్యాపరంగా అభివృద్ధి చెంది పలువురికి వెలుగునివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేంద్రకుమార్ ,తదితరులు ఉన్నారు.

## రైతులు సహకార సంఘ గోదాంలను వినియోగించుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మండలంలోని రైతులు నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార సంఘం గోదాంను తమ వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకు నేందుకు వినియోగించుకోవాలని హుజూర్‌నగర్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఎరగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.బుధవారం గోదాంను పరిశీలించిన అనంతరంఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్మించిన గోదాం రైతులు తమ ధాన్యం నిల్వ చేసుకోవడానికి అన్నిరకాల వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే సంఘం ద్వారా రైతులకు అవసరమైన పురుగు మందు లు, విత్తనాలు, ఎరువులు అన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయన వెంట సిఈవో నరేందర్, సిబ్బంది, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 6 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ పట్టణంలో డా.బిఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతిని బుధ వారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ప్రధాన రహదారిలో కోర్టు వద్దగల అంబేద్కర్ విగ్రహానికి ఈ సందర్భంగా పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా డా.బిఆర్.అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతికోసం కృషిలో భాగంగా రాజ్యాంగంలో చట్టబద్ధమైన హక్కులు,స్వేచ్ఛ కల్పించిన పీడిత తాడితవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి,మాజీ మున్సిపల్ చైర్మన్‌దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్,గల్లా వెంకటేశ్వర్లు,దగ్గుబాటి బాబురావు,సోమగాని నరేందర్‌గౌడ్,బచ్చలకూరి బాబు,బయ్యారపు రామారావు,కౌన్సిలర్ రాజునాయక్,కంకణాల పుల్లయ్య, రవినాయక్, పోతుల జ్ఞానయ్య, ముక్కంటి, బయ్యారపు రవీందర్, హరీష్, మార్క్స్, గొట్టెముక్కల రాములు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు కంచుకోట అనంతగిరి గ్రామం

### పార్టీని బలోపేతం చేయడంలో దేగ కొండయ్య పాత్ర అమోఘం

*అనంతగిరి, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*

గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి 58 వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన సంగతి తెలిసిందే. అనంతగిరి మండలం నుండి 4697 ఓట్ల మెజార్టీ సాధించి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచింది. 2014 నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీని బలోపేతం చేయడంలో నాయకులు సఫలమయ్యారని చర్చించుకుంటున్నారు. అనంతగిరి మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీకి 543 ఓట్ల మెజార్టీ రావడం విశేషం. అనంతగిరి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంలో దేగ కొండయ్య పాత్ర విశేషమైనదని గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. 2018 నుండి 2023 మధ్య అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కొని అధికార పార్టీకి ఎదురొడ్డి నిలిచి దేగ కొండయ్య పార్టీని కాపాడుతూ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాడని కార్యకర్తలు చెప్పడం విశేషం. 2018లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున అనంతగిరి గ్రామంలో పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ కాంగ్రెస్ పార్టీపై ఉన్నటువంటి మమకారంతో ఎంపిటిసి ఎన్నికల్లో పాలవరం ఎంపిటిసి స్థానం నుండి తన భార్యను కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ



చేయించి ఓటమి పాలు కావడంతో ఆర్థికంగా భారీగా నష్టం వాటిల్లినప్పటికీ పార్టీని వీడకుండా ఉత్తమ్, పద్మావతిరెడ్డిలపై ఉన్న అభిమానంతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కీలకమైన పాత్రను పోషించి నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో మండలంలో తన గ్రామం నుండి అత్యధిక మెజార్టీని సాధించడంలో కీలకపాత్రను పోషించాడని గ్రామంలో కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

## విద్యుత్ సమస్యతో సతమతం

*మునగాల, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*

మండలంలో మీచౌంగ్ తుఫాన్ కారణంగా వోల్టేజి అప్ అండ్ డౌన్‌తో ప్రజలు సతమతమయ్యారు. ఇదిలా ఉంటే మంగళవారం రాత్రి తరుచు విద్యుత్ అంతరాయం వాటిల్లడం, ఒక్కసారిగా హై, లోవోల్టేజ సంబ వించడంతో గ్రామంలోని పలువురు ఇళ్లల్లో విద్యుత్ సామాగ్రి దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ సమస్యతో సతమతమవుతున్న తరుణంలో తీవ్రస్థాయిలో అంతరాయం జరిగిందన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాలో సమస్యలు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించాలి


*నడిగూడెం, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*



మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంకా తుఫాన్ ప్రభావం ఉన్నందున కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐకెపి కేంద్రాల్లో ధాన్యం ఉంటే తడవ కుండా చూడాలని, వెంటనే మార్కెట్‌కు తరలించేలా చర్యలు తీసుకో వాలన్నారు. మండలంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ముంద స్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్, ఎంపిడివో సయ్యద్ ఇమామ్, ఎంపివో లింగారెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి

**చిలుకూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను మండలకేంద్రంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.పి.యస్ ఆధ్వర్యంలో జె.జె నగర్ కాలనీ వద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీయస్ మండల ఇన్‌చార్జ్ మల్లెపంగు సూరిబాబు, నాయకులు సిద్దెల శ్రీను, జిల్లా శ్రీను, గజ్జి నవీన్, యల్లయ్య, కార్తీక్, శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు. యస్.యస్.యూ.ఐ మండల అధ్యక్షులు సూకపంగు మణికంఠ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.



## ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

*నడిగూడెం, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*



స్థానికంగా బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రజలకు స్వేచ్ఛ, సమా నత్వం, సౌభ్రాతృత్వం కలుగుతున్నాయన్నారు. రాజ్యాంగ ప్రతి ఫలాలను ప్రజలంతా చవిచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శాంతయ్య, సాయిబాబా, సుధీర్, దున్నా శ్రీనివాస్, విజయ్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు

*కోదాడ రూరల్,(ప్రభాతవార్త):*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో స్థానిక మసీద్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు భూక్య రవి నాయక్‌లు మాట్లాడుతూ.. నూతన భారతదేశానికి ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతుడు అంబేద్కర్ అని, భారత దేశ కేంద్ర తొలి న్యాయ శాఖ మంత్రిగా, కార్మిక శాఖ పాటు కేంద్రంలో ఉన్నటువంటి వివిధ పదవులను అలంకరించి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే కాకుండా దళిత పేద కుటుంబంలో పుట్టి ప్రపంచంలో నే ఉన్నటువంటి గొప్ప చదువులు చదివిన మహోన్నతుడు అంబేద్కర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో యావత్ భారత దేశ ప్రజలు నడుస్తూ ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగిస్తూ ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపూరి గోపి, రాయల వెంకన్న, ఇరుగు శ్రీరాములు, రాయల గోపి తదితరులు పాల్గొన్నారు.



కోదాడ వార్త



## వర్షం దెబ్బతో బంతి రైతు విలవిల...

### మీచౌంగ్ తుఫాన్‌తో రైతన్న ఆందోళన

*అనంతగిరి, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*



మీచౌంగ్ తుఫాన్‌తో రైతన్నలు విలవిలలాడుతున్నారు. చేతికి వచ్చిన పంట తుఫాన్ ప్రభావంతో నోటికాడికి రాకుండా పోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురుగాలుల వలన మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన కొలు రైతు మీసాల ఏసోబు ఎకరం పొలంలో వేసిన బంతి తోట పూర్తిగా నీట మునిగి మొక్కలు నేలకు వాలడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సుమారు లక్ష రూపాయల పెట్టుబడితో బంతి పంట వేశానని అనుకోకుండా వచ్చిన తుఫాన్‌తో ఆర్థికంగా నష్టపోయినట్లు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి దళిత కుటుంబానికి చెందిన నాపై దయతో ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా రైతు వేడుకుంటున్నారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

*మునగాల, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)*



మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎల్. శ్రీను మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని, ఆయన అడుగు జాడల్లో మనమందరం కలిసి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య, మండల అధికార ప్రతినిధి పాతకొట్ల నాగరాజు, వంది జాను, ఆనంద్, నరేందర్, ఆకాష్, జాన్, నెమ్మాది వెంకటేశ్వర్లు, మేరిగ శ్రీను, నెమ్మాది పవన్, రాజు, మహేష్, నరసింహారావు, జిల్లా జాన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 881.5 మి.మీ వర్షపాతం నమోదు

*ప్రభాతవార్త, సూర్యాపేట*

జిల్లాలో ఈ నెల 5 ఉదయం 8:30 గంటల నుండి 6వ తేదీ ఉదయం 8:30 గంటల వరకు 881.5 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లా సగటు 38.3 మి.మీ వర్షపాతంగా నమోదైంది. మునగాల మండలంలో 60.4 మి.మీ, మోతెలో 56.2, మేళ్లచెరువు 53.6, మఠంపల్లి 51.2, నూతన్‌కల్ 49.2, అనంతగిరి 48.8, నడిగూడెం 48.6, ఆత్మకూరు(ఎస్) 43.6, గరిడేపల్లి 43.2, హుజూర్‌నగర్ 42.6, నేరేడుచర్ల 41.0, కోదాడ 40.2, చిలుకూరు 39.8, సూర్యాపేట 38.6, చింతలపాలెం 35.2, చివ్వెంల 34.2, మద్దిరాల 31.4, తుంగతుర్తి 26.2, జాజిరెడ్డిగూడెం 24.8, నాగారం 23.8, తిరుమలగిరి 23.8, పెన్‌పహాడ్ 14.8, పాలకవీడు మండలంలో 10.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

## మహనీయునికి ఘన నివాళులు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల అభివృద్ధి ప్రధాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ దళిత సంఘ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన, మహానేత, ప్రతీ ఒక్కరికీ ఆదర్శం ఆయన చూపిన బాటలో మనందరం ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షపీ, బచ్చలకూరి నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు గంధం పాండు, చీమ శ్రీను, కర్ల సుందరబాబు, కుడుముల శ్రీను, సిద్ధల రాంబాబు, కర్ల కమాన్, గడ్డం ఏసు, పంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుల అరెస్టు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను బుధవారం రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నేరేడుచర్లకు చెందిన అమరగాని నరేష్, పూసపాటి నరేష్ సాయి, మేళ్లచెరువుకు చెందిన పషా, నవీన్ రెడ్డి, హుజూర్నగర్‌కు చెందిన ఎస్‌కే.మదర్‌లు తొగర్రాయి శివారులోని కూచిపూడి గ్రామం మార్గ మధ్యలో తోటలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారంతో దాడి చేసి వారి నుండి రూ.6210 నగదు, మొబైల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## తప్పిన ప్రాణహాని...జరిగిన ఆస్తి నష్టం


**-నిద్రమత్తులో అతివేగంగా కారు నడిపి ఫుట్‌పాత్‌పై బండ్లు ఢీ**

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*

నిద్రమత్తులో అతివేగంగా కారు నడిపి ఫుట్‌పాత్‌పై ఉన్న తోపుడు బండ్లను షాపును ఢీ కొట్టిన సంఘటన బుధవారం మున్సిపాలిటీ ఆఫీసు ముందు చోటు చేసుకుంది. పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం కోదాడకు చెందిన ఒక కారు డ్రైవర్ కారును అతివేగంగా, అజాగ్రత్తగా, నిద్రమత్తులో నడిపి మున్సిపాలిటీ ఆఫీసు ముందు నిలిచిన మున్సిపాలటీకి చెందిన ఒక ట్రాలీ వెహికల్‌ను, ఒక టీ స్టాల్‌ను, మూడు తోపుడు బండ్లను ఢీ కొట్టాడని వివరించారు. దీంతో అవి పూర్తిగా ధ్వంసం అయ్యాయని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదని, మున్సిపాలిటీ ఆఫీసు డ్రైవర్ గుండెల రాము ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బాలు నాయక్ గెలుపుతో మొక్కులు తీర్చుకుంటున్న కార్యకర్తలు

*చింతపల్లి ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ భారీ మెజారిటీతో గెలుపొందితే చింతపల్లి శ్రీ గట్టు మైసమ్మ తల్లికి నూటొక్క కొబ్బరికాయలు కొడతానని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నాగటి లింగయ్య మొక్కుకోగా తన కోరిక నెరవేరడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచచ్ ముచర్ల యాదగిరి సమక్షంలో గ్రామ కర్యకర్తలు దండుగ కదిలి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. అదేవిధంగా ఎమ్మెల్యే బాలు నాయక్‌కి మంత్రి పదవి రావాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సదానందం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఉపసర్పంచ్ సలీం, కాసారపు శ్రీనివాస్, ఎల్లెంకి రాధకిషన్, గ్రామశాఖ అధ్యక్షుడు గోవిందు రవికుమార్, లస్కర్ జహంగీర్, ఎల్లేంకి శ్రీను, కొప్పుల శ్రీను, బండి సైదులు, ఆఫ్జల్, గుడెల్లి వెంకటయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 6,ప్రభాతవార్త:*

పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహా, అంబేద్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బుస్సు మధుసూదన్ అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంటరానితనం, అసమానతలు, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుబావుడు అంబేద్కర్ అని అన్నారు. నేటి యువత ఆయననకు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపగోని నర్సింహా, అంబాల ప్రవీణ్



కుమార్, గరిషె శ్రీను, యూత్ సభ్యులు దుబ్బ విఘ్నేశ్వర్, కాసర్ల రాజు, జిల్లా వెంకట్ నాయకులు చెరుకు స్వామి, మారగోని అంజయ్య, గోపగోని నర్సింహా, రెడపాక రాజ్‌కమల్, జిల్లా లింగస్వామి, నమ్ముల అనిల్, రెడపాక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యొక్క టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న వెంకన్న గౌడ్

*చిట్యాల రూరల్, డిసెంబర్ 6,ప్రభాతవార్త:*



నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్ ఆ గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ సహిత అంబిక జగదీశ్వరాలయం వద్ద ఆ పార్టీ నాయకులు కంచర్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యొక్క (1,001) టెంకాయలు కొట్టి ఆయన తన మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల రమేష్, ఉపాధ్యక్షులు నందిపాటి మహేష్, మాజీ సర్పంచ్ బోయపల్లి స్వామి, వార్డు సభ్యులు మామిడి నగేష్, బోయపల్లి రజిత, మెట్టు నాగశంకర్, సీనియర్ నాయకులు వరికుప్పల మైసయ్య, శిరసు ఇద్దయ్య, ఆవుల పెంటయ్య, బోయ లింగస్వామి, కట్టెల లింగస్వామి, కొత్త నాగరాజు, కొండ శేఖర్, హెచ్చు నర్సింహా, దేశపాక మధు, ఆవుల శ్రీను, పరమేష్, బొజ్జ శంకర్, యూత్ నాయకులు ఉమర్, ఈరమల్ల దయాకర్, సతీష్, వేణు, జున్ను, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో ప్రారంభమైన కనకదుర్గా విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు

*నాగార్జునసాగర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:*






నాగార్జునసాగర్ పరిధిలోని నెల్లికలు క్రాస్ రోడ్డు సమీపాన ఉన్న శ్రీ వరసిద్ది వినాయక స్వామి దేవాలయంలో శ్రీ కనకదుర్గ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవములు బుధవారం నుండి ప్రారంభమైనాయి. బుధవారం నుండి శుక్రవారం వరకు నిర్వహించే ఈ మహోత్సవంలో గణపతి పూజ, దుర్గాభిషేకము,చండీ హోమం, దుర్గాదేవి హోమమును మూడవ రోజున దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా ఆలయ పూజారి జగన్మోహన్ తెలిపారు. కాగా బుధవారం నాడు నిర్వహించిన పూజా కార్యక్రమంలో నెల్లికలు గ్రామానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## సిఎంగా రేవంత్‌రెడ్డి ఎంపికపై హర్షం

*డిండి,డిసెంబర్ 6,ప్రభాతవార్త*

తెలంగాణ ముఖ్యమంత్రిగా టిపిసిసి చీఫ్, కొడంగల్ ఎమ్మెల్యే ఏనుగుల రేవంత్‌రెడ్డిని ఎంపిక చేస్తూ ఎఐసిసి నిర్ణయం తీసుకోవడంపై డిండి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ప్రజాపాలనకు ప్రజలు మద్దతు పలికారని, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడంతో ప్రజలు మేలు జరుగుతుందని, సిఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందన్నారు. రేవంత్‌రెడ్డి సిఎంగా ప్రమాణ స్వీకారానికి ప్రజలను మండలం నుంచి భారీగా తరలించనున్నట్లు తెలిపారు. సిఎంగా రేవంత్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సారధ్యంలో దేవరకొండ నియోజకవర్గం ఘననీయమైన ప్రగతిని సాధించనుందన్నారు.



## రాజ్యాంగం ద్వారానే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి: గిరిధర్‌రెడ్డి

**నూతనకల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే బడుగు బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాలలో అవకాశాలు అభించాయని, భారత రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీలకు చట్టసభలలో రిజర్వేషన్ లను కల్పించిందని సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారత రాజ్యాంగ రూపకల్పన బాధ్యతలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు అప్పగించారని అన్నారు. ప్రపంచానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అంబేద్కర్ అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అద్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, నాయకులు జటంగి గణేష్‌యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారత జాతి గర్వించదగ్గ వ్యక్తి అంబేద్కర్

**దేవరకొండ,6డిసెంబర్,(ప్రభాతవార్త):**
బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం భారతీయ జనతా పార్టీ దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనే పవిత్ర గ్రంధాన్ని ఈ దేశ ప్రజలకు అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. బడుగు, బలహీన దళిత అనగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసి, నిమ్నజాతివర్గాల కోసం రిజర్వేషన్ తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. స్వాతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ సేవలను వాడుకుని ఆయనను అవమానించిందని, కానీ బిజెపి పార్టీ అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి గౌరవించిందని ,భారత పార్లమెంటులో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన పట్ల ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకుందని అన్నారు. కులమతాలకు అతీతంగా ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, ఎస్సీ మోర్చా నల్లగొండ జోనల్ ఇంచార్జ్ వస్కుల సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా బాస్కర్, సముద్రాల సహదేవ్, ఓబిసి ఎమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చండీశ్వర్, ఉపాధ్యక్షులు గంజి హరి, శేఖర్‌రెడ్డి అర్థం రమేష్, ఎర్ర భిక్షపతి, జూలూరు శ్రీను, చిత్రం ఉదయ్, కర్నాటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పలకలు వితరణ

**చిట్యాల రూరల్, డిసెంబర్ 6,(ప్రభాతవార్త):**



భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 1లోని చిన్నారులకు అదే గ్రామానికి చెందిన మాంకాల కృష్ణ లలిత దంపతులు బుధవారం పలకలు, బలపాలు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రేణుక, ఆయమ్మ, ఉయ్యాల లింగమ్మ దాత కుటుంబసభ్యులు మేడి లక్ష్మమ్మ, మేడి సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**మర్రిగూడ, డిసెంబర్ 6 (ప్రభాతవార్త)**



మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని, ఆయన అడుగు జాడల్లో మనమందరం కలిసి ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఇంచార్జి రాందాసు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలుగౌడ్, జమ్ముల వెంకటేష్‌గౌడ్, జిల్లా నాయకులు పల్లె మల్లేష్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ ఈద రాములు, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, టిడిపి మండల నాయకులు పుప్పాల యాదయ్య, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరపంగి శ్రీనివాస్, మండల నాయకులు ఎడ్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంధం ఊరేగింపును విజయవంతం చేయాలి

**ఆలేరు, డిసెంబర్ 6, (ప్రభాతవార్త):**





ఆస్థాన హజ్రత్ సయ్యద్ హమ్మద్ బదియోద్దిన్ ఫిర్ కుత్బుల్ జిందాషా మదర్ సాహెబ్ ఉర్స్ ఉత్సవాలు, గంధం ఊరేగింపును విజయవంతం చేయాలని దర్గా సంరక్షకులు అజ్రత్ మదర్ హస్సేన్ అలీ బీదని మధు కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 8న జరిగే గంధం ఊరేగింపు కాటమయ్య నగర్‌లో బీదని మధుకుమార్ ఇంటి నుండి రామసముద్రం రోడ్డు ఉన్న దర్గా వరకు, ఊరేగింపును చేపడతామని, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోబన్‌రెడ్డి, మదర్‌డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మొత్కుపల్లి జ్యోతి ప్రవీన్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, గౌరవ అధ్యక్షులు ఎండీ ఖాదర్, తదితరులు హాజరవుతారని, భక్తులకు పెద్ద ఎత్తున హాజరుకావాలని అన్నదాన ఏర్పాటు సౌకర్యం కలదును అని తెలిపారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-రుద్రమదేవి నరేంద్రప్రసాద్

**చింతపల్లి (ప్రభాతవార్త):**



అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ అన్నారు. చింతపల్లి మండలం, కుర్మేడు గ్రామంలో ఆమె ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేటి నాటి తరాలకు ఒక మార్గదర్శకమని అన్నారు. 67వ వర్ధంతి సందర్భంగా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, ఉపసర్పంచ్ పెంటమళ్ళ జంగయ్య, సిలివేరు జంగయ్య, మాజీ సర్పంచ్ గౌని గీత జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు పోలమోని అయోధ్య, కొండ్రెడ్డి రాములు, కురుమేటి వెంకటరమణ, కురుమేటి, మాజీ వార్డు సభ్యులు బుర్రి యాదయ్య గౌడ్, కుర్మేటి రాములమ్మ, సిహెచ్.మంజుల, రామకృష్ణ, పోలమోని శేఖర్, గాదగోని వెంకటయ్య గౌడ్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి.ఇబ్రహీం, కురుమేటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**మోతె, డిసెంబర్ 6, (ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి బుధవారం మండల కేంద్రంలో పల్లెల పరివర్తన సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి సందర్భంగా సొసైటీ చైర్మన్ పల్లెల లక్ష్మణ్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు విద్యా వైద్యం ఆర్థిక రంగాలలో అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు బొర్రా మధుసుదన్, గ్రామ ఉపసర్పంచ్ దోసపాటి రాములు, సీఆర్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు సాలయ్య, పీడీఎస్‌యుఅయు నాయకులు ఎల్ఎన్ రాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు యండి ఫరీద్, ఐతగాని వెంకన్న, బొల్లం నారాయణ, పాల సొసైటీ చైర్మన్ బొడ్డు నర్సయ్య, రాము, గంగాధర్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నివాళులర్పించిన వేసిన బొజ్జ చినవెంకులు

**కేతేపల్లి, డిసెంబర్ 6, (ప్రభాతవార్త):**



కేతేపల్లిలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చినవెంకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య, లింగయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కేతేపల్లి, డిసెంబర్ 6, (ప్రభాతవార్త):**



కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిమల్ల సుధీర్, సింగిల్ విండో డైరెక్టర్ వంగూరి ఇస్సాక్ పెరిక మల్లయ్య, దొంత లింగయ్య, పుట్ట సతీష్,కేశబోయిన సతీష్, చలమంద ప్రభాకర్, అబ్రహం శివ పలువురు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**ఆలేరు, డిసెంబర్ 6, (ప్రభాతవార్త):**




బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్బిఐ ఆవరణ ముందు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కార్యదర్శి వల్లపు ఉప్పలయ్య, ముదిగొండ శ్రీకాంత్, మన్నే సంతోష్, బిజన బాస్కర్, కుళ్ల నర్సింహులు, సందుల సురేష్‌గౌడ్, ప్రకాస్, చిన్నం యాదగిరి, జెట్ట సిద్దులు, శ్రవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

వలిగొండ, ప్రభాతవార్త :

ఉరి వేసుకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం వలిగొండ పట్టణంలోని పల్లె ప్రకృతి సమీపంలోని వడ్డెర బస్తీలో చోట చేసుకుంది. పూర్తి వివరాలు పట్టణానికి చెందిన గొలుసుల భాస్కర్ (30) ఉరి వేసుకుని మృతిచెందాడు. మృతుని ఆర్య గొలుసుల వినోద పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోని వివరాలు ప్రకారం .. మాకు ఏడు సంవత్సరాల క్రితం వివాహం అయ్యి ఒక బాబు, ఒక పాప సంతానం ఉన్నారని నా భర్త గత కొంతకాలంగా మద్యానికి బానిసై పనికి వెళ్ళకపోవడంతో పూడగడవక పోవడంతో తన పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్ళానని, నేను నాలేదన్న బెంగతో మద్యం మత్తులో ఏమి చేయాలో తోచక జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని మృతిచెందాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గొల్ల కురుమల సామాజిక వర్గానికి చెందిన ఐలయ్యకు క్యాబినెట్‌లో చోటు కల్పించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



రాష్ట్రంలో 119 ఎమ్మెల్యేలు గొల్ల కురుమల సామాజిక కులానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ, విన్నవించుకున్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గొల్ల కురుమల ఐక్యవేదిక మండల నాయకులు పూలపల్లి వెంకటేశం, పసుల సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గొల్ల కురుమల 18 శాతం ఉన్నారని, తమకు ప్రభుత్వం క్యాబినెట్‌లో సముచిత స్థానం కల్పించి గొల్ల కురుమలకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమల వెంకటేశం, గంధమల్ల వెంకటేష్, ఎల్లేష్ యాదవ్, నరేష్ యాదవ్, కొమరయ్య, బాలేష్, మల్లేశం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బొల్లారం లలిత మృతి చెందడంతో వారి కుటుంబానికి వాసాలమర్రి గ్రామ అంబేద్కర్ యూత్ సభ్యులు రూ.14వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం మృతురాలి కుమారుడు బొల్లారం ప్రభాకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరి, రవి, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, శ్రీహరి, నాగేష్ పాల్గొన్నారు.

## జాల గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి

రాజాపేట ప్రభాతవార్త:

భారతరాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జాల గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నివాళులు అర్పించారు. ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన వారిలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమ న్యాయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అన్ని వర్గాల ప్రజలందరికీ న్యాయం చేస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవాత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి తెలిపారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధులను ఉత్సవ విగ్రహాలుగా మార్చిందని, ఎటువంటి నిధులను ఇవ్వకుండా అన్యాయం చేసిందన్నారు. గ్రామాలలో పనులు చేయడం కోసం ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడిన విషయం వాస్తవమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక అంచలవారిగా అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలని, తమ విధుల పట్ల ఎవరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, అందరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఆలేరు ఎమ్మెల్యేగా ఎన్నికైన బీర్ల ఐలయ్య ఎన్నికకు సహకరించిన మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మండలంలో సమావేశాన్ని నిర్వహించి ముఖ్యఅతిధిగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఘనంగా సన్మానించుకొని మండల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజారాం నాయక్, భాస్కర్ నాయక్, పూలపల్లి వెంకటేశం, గందమల్ల రాములు, సోమల వెంకటేశం, పసుల సత్యనారాయణ, బాబు నాయక్, మోహన్ బాబు, పాముల రాజు, బొల్లారం జగదీష్, ఆకుల శేఖర్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# డాక్టర్ బీ.ఆర్.సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ బూసి మహేష్, ఎన్‌హెచ్‌పిసి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్‌లు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావుల్లో అగ్ర గన్యులు భారతదేశ పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారని, ఆయన చెక్కిన రాజ్యాంగ శిల్పంలో ప్రపంచ మానవతా లౌకిక భావన ప్రజాస్వామ్య వ్యవస్థలోని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వాలను భారత ప్రజలకు లభించడానికి తీవ్రంగా కృషి చేశారు. వినిర్మాణంగా ద్వేష రహితంగా జీవించారు. అదే జీవన విధానం అందరికీ ఆచరణీయం అని, ఆయన సిద్ధాంతాలైన కుల నిర్మూలన అస్పృశ్యత నివారణ, ఆర్థిక సమానత్వం, మానవ హక్కులు బహుజన సాధికారతలను సాధించడానికి మనం దరం ముందుకెళ్ళాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మన దేశ చరిత్రను అంబేద్కర్ పూర్వం అంబేద్కర్ తర్వాత అని చదువుకోవాల్సిన అవసరం ఉందని, ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ గొప్ప మేధావిగా గుర్తించబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో బందారి యాదగిరి, పల్లెపాటి బాల్ నరసింహ, మోత్కుపల్లి బిక్షపతి, ఒంకరి రమేష్, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## మండలంలో 60.4 మి.మీ వర్షపాతం నమోదు

మునగాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మంగళవారం 60.4 మి.మీ వర్షపాతం కురిసినట్లు తహసీల్దార్ ఆంజనేయులు తెలిపారు. మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షపాతానికి ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. మండల ప్రజలు ఇబ్బందులు పడకుండా అప్రమత్తం చేశామన్నారు. గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా రెవిన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి


భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్ల నాగేశ్వర్ అధ్యక్షతన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్ల లక్ష్మణ్, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు పోతగల్ల దానయ్య, కరగల్ల కుమార్, కుక్క స్వామి, చెరుకు వెంకటేశం, పోతగల నరసింహా, పెద్దల బాబు, కమిటీ సభ్యులు, కుక్క బాలనర్సింహా, ముట్టపురం రవి, పెద్దల సుధాకర్, కుక్క శివ, వినోద్, నల్ల మహేందర్, పెద్దల నవీన్, కుక్క శ్రీకాంత్, వంశీ, కుక్క అరుణ్, నల్ల శివ, కుక్క సంపత్, కాలనీవాసులు కుక్క దానయ్య, పోతగాల్ల జంగయ్య, ఎడ్ల లింగస్వామి, కుక్క కుమార్, బొడ్డు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కార్తీక మాసం బహుల పక్షము నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో, ఆలయ కమిటీ సభ్యుడు తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ పెళ్లిరోజు సందర్భంగా సతీసమేతంగా శ్రీ స్వామివారిని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యులు వారికి వేదమంత్రోచనాలతో శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. భాస్కర్ దంపతులకు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చింతకింది రామదాసు, వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్, గొరాయపల్లి ఎంపీటీసీ సామల పద్మ ప్రభాకర్, చిన్న గొరాయపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం, ఆలయ కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు, బంధుమిత్రులు తదితరులు భాస్కర్ దంపతులకు ఈ సందర్భంగా పెళ్లిరోజు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా భాస్కర్ దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విఓఏల ఫిర్యాదును తిరస్కరించిన ఏపిఎం

- సిసిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు
- దిక్కుతోచని స్థితిలో విఓఏలు
- కన్నీళ్లు పెట్టుకున్న కనికరించని ఏపిఎం
- జిల్లా అధికారులు స్పందించాలంటూ వేడుకోలు



**చింతపల్లి ప్రభాతవార్త :** చింతపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మహిళా విఓఏలపై సిసిల వేధింపులు ఒక్కొకటి తెరపైకి వస్తున్నాయి. మండలంలోని కుర్మపల్లి క్లస్టర్ పరిధిలోని ఏడు గ్రామాలలో పని చేసే మహిళా విఓఏలని చూడాకుండా అసభ్యకరపదచులన చేస్తూ రికార్డ్స్ కూడా చూడకుండా మీరు ఏం పని చేసారని మీకు వేతనాలు ఎలా ఇవ్వలని, గ్రేడింగ్ పేరుతో నెలకు వచ్చే రూ.3900 వేతనాలను కూడా రాకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న సిసిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బుధవారం చింతపల్లి వెలుగు ఏపీఎంకు వీఓఏలు ఫిర్యాదు ఇస్తున్న తీసుకోకుండా ఈనెల 15వ తారీకు మాట్లాడుకుందాం. అప్పటివరకు నేను ఏ ఫిర్యాదులు తీసుకోనని వీఓఏలపై అగ్రహించడంతో చేసేదమిలేక వెనుతిరిగారు. దీంతో నిరాశచెందిన విఓఏలు ప్రభాతవార్తకు తమ గోడును వెళ్ళబుచ్చుకున్నారు. గతంలో కూడా కుర్మపల్లి సిసి పైన ఏపిఎం ముందు ఒక విఓఏ తమ గోడును కన్నీళ్ల పెట్టుకొని వెళ్ళబుచ్చుకున్న కనికరించలేదంటూ తెలిపారు. సిసికి సరైన పనిరాక రికార్డులు చూడకుండా, ఆయన కింద పనిచేసే మేము పని చేయకుంటే, మాతో పని చేయించుకువాడని, సిసి కూడా విధులు నిర్వహించనట్లేనని, అప్పుడు ఆయన వేతనం ఎలా తీసుకుంటాడని మండిపడ్డారు. పైఅధికారులకు ఒక న్యాయం, క్రింది స్థాయి సిబ్బందికి ఒక న్యాయమా..? కుర్మపల్లి క్లస్టర్ పరిధిలోని సాయిరెడ్డిగూడెం, కృష్ణరాయానిపల్లి, యం మల్లేపల్లి, నర్సింహాపురం వర్కల, పికే మల్లేపల్లి, కుర్మపల్లి ఏడు గ్రామాల విఓఏల వేతనాలను ఒకరికి సంవత్సర వేతనం, మిగతా వారికి మూడు నెలల వేతనాలలో కోతలు విధించినట్టు తెలిపారు. అన్ని నెలల వర్క్ డన్ రిపోర్ట్ అందించినప్పటికీ, అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్న మహిళలకు గ్రేడింగ్‌ల పేరుతో వేతనాలను ఆపడం సరికాదన్నారు. పని చేస్తున్నప్పటికీ గ్రేడింగ్ పేరుతో వేతనాలు ఎలా రావని ప్రశ్నించిన వీఓఏలపై మాటలతో మానసికంగా ఇబ్బంది పెట్టడని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సిసిపై చర్యలు తీసుకొని ఇలాంటి ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరారు.

## సూర్యాపేట జిల్లాలో దివ్యాంగులు ఓటింగ్ 95.83 శాతం నమోదు

వసతుల కల్పనతో పెరిగిన ఓటింగ్

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు



**సూర్యాపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లాలో శాసనసభ ఎన్నికలు 2023 లో దివ్యాంగులు పోలింగ్ 95.83 శాతం నమోదు అయినదని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో దివ్యాంగుల కొరకు ప్రత్యేక ఏర్పాటు వసతులు కల్పించడం జరిగిందని దీనివలన జిల్లాలోని దివ్యాంగులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అని తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా సూర్యాపేటలో 89శాతం, హుజూర్‌నగర్‌లో 96శాతం, కోదాడలో 96శాతం, తుంగతుర్తి లో 100శాతం దివ్యాంగుల ఓటింగ్ శాతం నమోదు అయిందని, నియోజకవర్గాల వారీగా దివ్యాంగుల ఓటింగ్ శాతం నమోదు అయిందని తెలిపారు.

# సాగర్ ఆయకట్టులో వరినాట్లు ప్రారంభం



**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 6 ప్రభాతవార్త**

నాగారు ్జనసాగర్ ఆయకట్టు ప్రాంతంలో అన్నదాతలు యాసంగి పంటకు వరినాట్లను ప్రారంభించారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల కాకపోవడంతో వానాకాలం వానాకాలం పంటలో సాగు చేసిన పంటకు నీరందక ఎండిపోయి రైతుల ఇబ ్బందులకు గురైనారు. అతికష్టం మీద వరిసాగు పూర్తి చేశారు. తీరాపంట చేతి కొచే ్చ సమయ ంలోకూడా అకాల వర్షాలకు మండలంలో సుమారు 3వేల ఎకరాల పంట ఎ ్ ం ట న ు బోర్లు, బావులు, చెరువులు ఆధారంగా చేసుకొని సాగు చేశారు. నేరేడుచర్ల మ ండలంలో సుమారు 20 వే ల ఎ క ్ రా ల ు వానాకాలం పంటలు సాగు చేశారు. సాగర్ కాలువల ద్వారా నీరు రాకపోవడం, సమృద్ధిగా వ ం ా ్ ల ు కు ర వ క పో వ డ ం తో నేలకొరిగి రైతులకు నష ్టం వాటిల్లింది. సాగు చేసిన రైతులకు మా త్రం గతంలో కన్నా పంట దిగుబడి అధికంగా వచ్చింది. ధర కూడా ఊహించిన దానికన్నా అధికంగా రావడంతో రైతులు ఉత్సాహంగా యాసంగి పంటకు సమాయత్తమవుతున్నారు. యాసంగిలో నీటి లభ్యత కోసం అదనంగా బోర్లువేయడం, పైప్‌లైన్లు ఏర్పాటు చేసుకోవడంలాంటి ప్రయత్నాలు చేపట్టారు. అంతే గాకుండా తక్కువకాలంలో పంట దిగుబడి వచ్చే వరి విత్తనాలను ఎంపిక చేసుకుంటున్నారు. మార్చి నెలవరకు పంట పూర్తయే ్య విధంగా యాసంగి పంట సాగు చేస్తున్నారు. మార్చి తర్వాత వచ్చే వడగళ్ళ వానకు, ప్రకృతి వైపరీత్యాల వలన నష ్టం వాటిల్లకుండా పంటరకాలను ఎంపిక చేసి కొంటున్నారు. మండల ంలో యాసంగిలో 17వేల ఎకరాల వరి పంట సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు.

## మిల్లర్లు సకాలంలో సిఎంఆర్ బియ్యం అందించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త :** రైస్‌మిల్లర్లు సకాలంలో సిఎంఆర్ బియ్యం అందించాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అదేశించారు. బుధవారం మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పలు రైస్‌మిల్లులకు కోటా ప్రకారం కేటాయించిన ఐకెపి ధాన్యం బాపతు కస్టమ్ మిల్లింగ్ చేసిన బియ్యంతో పాటు బాయిల్డ్ రైస్‌ను సకాలంలో ఎఫ్‌సిఐకి సమర్పించాలని మిల్లర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ బి.చెన్నయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ఉపాధ్యక్షులు అశోక్‌రెడ్డి, మిర్యాలగూడ డిటిసిఎస్ జావిద్, అర్ఐ సురేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బోధనలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు : డిఈవో భిక్షపతి



**త్రిపురారం, 6డిసెంబర్, ప్రభాతవార్త:** సమగ్ర అభియాన్ పథకాన్ని వినియోగించుకుని కృత్యాధార బోధనను తరగతుల, సబ్జెక్టులవారిగా బోధించడంలలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు తొలిమెట్టు, ప్రాథమికోన్నత స్థాయి ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఉన్నతి సమీక్షా సమావేశాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ స ం ద ర ్భ ం గా ఉ పా ధ్యా య ు ల న ు అంశాలన వారిగా శిక్షణ వివరాలను అడిగి తె ల ు న ు క ు న్నా ర ు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల మనుగడకోసం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడంతో పాటు ,అందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విదంగా చూడాలని, అర్థవంతమైన సులభతర బోధనను అందేలా చూడాలన్నారు. సమగ్ర శిక్ష ద్వారా స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌ను ప్రతి ఉపాధ్యాయుడు డౌన్‌లోడ్ చేసుకుని విద్యార్థివారిగా ప్రారంభ పరీక్షల గ్రేడ్‌లను అప్‌లోడ్ చేసుకుని ప్రతి నెల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ప్రగతియాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధవహించి అన్ని సబ్జెక్టుల్లో సమగ్ర నైపుణ్యాలను పెంపొందించుకునేలా విద్యార్థులకు ప్రోత్సహించి ఏ గ్రేడ్ వచ్చేలా చూడాలన్నారు. మండల, జిల్లా , రాష్ట్ర స్థాయిలో పరిశీలన బృందాలను ఏర్పాటు చేశామని , పరిశీలన అంశాలను సంబందిత యాప్‌లో నమోదు చేసి అందులో ఉంచుతామన్నారు. గణితం సులభంగా అర్థమయ్యేలా బోధించేందుకు పలు మెలకువలను ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. బాలాజినాయక్, నోడల్ అధికారి రమావత్ రవి, కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, రిసోర్స్ పర్సన్స్ మల్లయ్య యాదవ్, మధుమోహన్, మధుకుమార్, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**మాడ్గులపల్లి, ప్రభాతవార్త:** మ ు ం డ ల ం లో ని బొమ్మకల్లు గ్రామంలో సల్కునూర్ ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పౌరసరఫరాలశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వరా ్షలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ముందుకు రావాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి కెటాయించిన మిల్లులకు ఎగుమతి చేయాలని అధికారులను ఆదేశించారు. మిల్లర్లు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా ఎగుమతి చేసిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వరరావు, డిఎం నాగేశ్వర్‌రావు, మండల తహశీల్దార్ షేక్ జమీరొద్దిన్, సివిల్ సప్లై డిటి జావిద్ ,ఎఆర్ఐ రేణుక, సహకార సంఘం కార్యదర్శి నరేష్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం - కృష్ణానాయక్

**తిరుమలగిరి సాగర్, డిసెంబరు 6, ప్రభాతవార్త:**

భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణానాయక్ అన్నారు. బుధవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని అణగారిన, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఎనలేని కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కుంటున్నారంటే అది కేవలం ఆయన కృషి వలనే సాధ్యమైందన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ శాగం రాఘవరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుముల అంజి, స్థానిక సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షులు పిట్టల తిరుమల్, గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, పిట్టల కృష్ణ, మండల మైనార్టీసెల్ అధ్యక్షులు రహీం, వసుపులేటి కృష్ణ, అంజిరెడ్డి, హరినాయక్, పాండునాయక్, సాలయ్య, శ్రీను, బ్రహ్మం, గోపినాథ్‌రెడ్డి, సుధాకర్, శ్రీను, యల్లయ్య, సుందరయ్య తదితరులు ఉన్నారు.



## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



కూరెళ్ళ గ్రామంలో బుధవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కూరెళ్ల సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, కూరెళ్ల ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, ఉప్పల నరసింహ, గడ్డం అశోక్, భాషబోయిన రాములు, డాక్టర్ లక్ష్మయ్య, బెజ్జంకి బిక్షం, భాషబోయిన లింగం, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు భాషబోయిన నవీన్, భాషబోయిన ప్రదీప్, రాంపాక ఉపేందర్, తుమ్మల గూడెం సాయి, గడ్డం నాగేష్, కొమ్ము సురేష్, వేముల బిక్షం, సత్తయ్య, సర్వయ్య వెంకన్న, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్‌కు ఎంపికైన జెట్ట నవ్యశ్రీ

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**




బుధవారం నల్గొండలో జరిగిన 67వ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్ అండ్ సెలక్షన్లో 17 సంవత్సరాల బాలికల, 32 కిలోల విభాగంలో రాయిపల్లి గ్రామానికి చెందిన స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న జెట్ట నవ్యశ్రీ బంగారు పతకాన్ని సాధించి, రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం తరపున త్వరలో ఢిల్లీలో జరగనున్న నేషనల్ స్థాయి పోటీలకు ఎంపిక కాబడింది. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, కరాటే కోచ్ వెంకట్ మాస్టర్, స్థానిక షెడ్యూల్ కులాల హాస్టల్ వార్డెన్ రాజాల భాయ్, వారి తల్లిదండ్రులు చిన్నారికి అభినందనలు తెలియజేశారు.

## సత్యపాల్ ఆకస్మిక మరణం కార్మిక వర్గానికి తీరని లోటు

**-సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ కార్మికులకు, ఇతర కార్మిక వర్గానికి పెండం సత్యపాల్ చేసిన సేవలు మరువలేనివని, ఆయన మరణం కార్మిక తీరని లోటు అని సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. కొరటికల్ గ్రామపంచాయతీ సీనియర్ కారోబార్ పెండెం సత్యపాల్ మంగళవారం ఆకస్మికంగా గుండెపోటుతో మరణించడం జరిగింది. వారి యొక్క పార్థివ దేహాన్ని వారి స్వగ్రామం కొరటికల్, ఆత్మకూర్ మండలంలో సందర్శించి వారి యొక్క పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, యూనియన్ గ్రామ మహిళా కన్వీనరన పొట్ట యాదమ్మ, సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం, ఉపాధ్యక్షులు ఆడెపు స్వామి, మండల గౌరవ అధ్యక్షులు నోముల స్వామి, మండల అధ్యక్షులు కూరెళ్ల కృష్ణయ్య, ఉపాధ్యక్షుల రేగటి శ్రీను, మండల కార్యదర్శి జ్ఞానేశ్వర్, వంది స్వామి, బిజ్జల విజయ్ కుమార్, భూశిపాక భాను, కోమిరె దామోదర్, లలిత, కల్వల లక్ష్మయ్య, మేడే యాదయ్య, ఆత్మకూర్(ఎం) మండలంలోని వివిధ గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**తిరుమలగిరి 06 ప్రభాతవార్త**




తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుడని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి సురేష్, సభ్యులు అయిత శ్రీనివాస్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘం ఆధ్వర్యంలో రాజాపేటలో అంబేద్కర్ వర్ధంతి

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కూతురు లింగం ఆధ్వర్యంలో బుధవారం రాజాపేటలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాపేట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కూతురు లింగం, చింతల దాస్, ఎర్ర గోకుల కృష్ణ, చింతల కోటయ్య, కొత్త కనకయ్య, చింతల కృష్ణయ్య, గుర్రం బాబు, గుర్రం శ్రవణ్, గౌడ నాగరాజు, ఎర్రగోకుల హనుమంతు, ఎర్ర గోకుల ప్రశాంత్, నర్సింగం సాయి, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, గడ్డం కృష్ణ, తలారి కరుణాకర్, డాక్టర్ కిషన్ సింగ్, కొన్నే విజయ్, రాజాపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు పృల రమేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**తిరుమలగిరి 06 ప్రభాతవార్త**



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయబోతున్న సందర్భంగా చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ శాఖ అధ్యక్షులు వై.నరేష్, పేరాల వీరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి రాజయ్య, జమ్మిలాల్, దుంపల కృష్ణారెడ్డి, సంకరి జనార్ధన్, బత్తుల శ్రీను, కందుకూరి అంబేద్కర్, కందుకూరి లక్ష్మయ్య, అమరేందర్‌రెడ్డి, బెదద కరుణాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**తుంగతుర్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**



తుంగతుర్తి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అంబేద్కర్ విగ్రహానికి యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు వీరబోయిన గంగరాజుయాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు అని, దేశం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుల లింగయ్య, ఉప్పుల శ్రీను, పవన్, నవీన్, వెంకన్న, వీరబోయిన శ్రీశైలం, కార్తీక్, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడు

కొండమల్లేపల్లి 06 ప్రభాతవార్త



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 67వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గంధం సురేష్, చిన్నఅడిశర్లపల్లి సర్పంచ్ శ్రీరాములు, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, వస్కుల బక్కులు, లింగయ్య, జానయ్య, మంగ్యానాయక్, చుండూరు వెంకటేశ్వర్లు, పెద్దిశెట్టి సుధాకర్, మధునాయక్, సిపిఐ నాయకుడు పర్వానాయక్, తోటపల్లి వెంకటయ్య, బూడిద రమేష్, ఎండి.జమాల్, ఎండి. ఖదీర్, సేవనాయక్, రాము, రవి పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు

మిర్యాలగూడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త

అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దళిత బహుజన సంఘాలతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితకాలం అణగారిన ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహా యోధుడు అంబేద్కర్ అన్నారు. బలహీనవర్గాల కోసం తన కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ రాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొండేటి శ్రీనివాస్, ఎంపిటిసిలఫోరం జిల్లా కార్యదర్శి బెజ్జం సాయి, బొంగరాల మట్టయ్య, వెంకటయ్య, మైనార్టీసెల్ అధ్యక్షులు మహ్మద్ గౌస్, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు ధైద రవి, దళిత బహుజన



నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**యువజన సంఘం ఆధ్వర్యంలో...**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు, 35వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు మంద సైదులు, నాయకులు చిన్నపంగ శ్రావణ్ కుమార్, మంద శ్రీనివాస్, ఊర రామకృష్ణ, పాదిల శ్రీనివాస్, నాగేందర్, ధైద కిరణ్, భరత్, చిన్న, మురళి, చంద్రశేఖర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

**కెఎన్ఎం కళాశాలలో,..**

మిర్యాలగూడ పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒన్, టూ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ రాంరెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, జె.నరేందర్‌రెడ్డి, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

నాగారం 06 ప్రభాతవార్త



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం, నాగారం బంగ్లాలో అంబేద్కర్ క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఫణిగిరి, మాచిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో వివిధ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడిగా, న్యాయవాదిగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అంబేద్కర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి రాజు, చిప్పలపల్లి సోమయ్య, దేవకొండ యాదగిరి, చిప్పలపల్లి మల్లేష్, గద్దల సైదులు, చిప్పలపల్లి సుధాకర్, కన్నెబోయిన వెంకటభిక్షం, బయ్యం వెంకన్న, కన్నెబోయిన రాంమూర్తి, అంజయ్య, ఆవుల వెంకన్న, సిహెచ్.అంజయ్య, చంద్రశేఖర్, యాదగిరి, లింగమల్లు, కొలిపాక సాయి, వద్దిగళ్ల బాబు, వంశీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బోగవెల్లి సునీత ఫౌండేషన్ ద్వారా విస్తృత సేవలందిస్తాం





-ఇల్లు లేని నిరుపేదలకు చేయూత..ప్రతి నెల 1000 అందజేత

-సర్పంచ్ వెంకటరమణచౌదరి(బాబి)

శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడరూరల్), డిసెంబర్ 6 ప్రభాతవార్త

తన ఊరురుణం తీర్చుకునేందుకు గ్రామంలోని నిరుపేదలకు అవసన్నహస్తం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న 'బోగవెల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్' ద్వారా విస్తృత సేవలనందిస్తానని అదర్శ గ్రామపంచాయతీ శ్రీనివాస్‌నగర్ సర్పంచ్, ఫౌండేషన్ ఛైర్మన్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామంలో తన భార్య జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన బోగవెల్లి సునీత మెమోరియల్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు కిరాయి ఇంట్లో నివాసముంటున్న వారికి అవాస భరోసా పథకం కింద 25 కుటుంబాలకు ప్రతి నెల 1000 రూపాయల చొప్పున ఆర్థికసాయం అందిస్తామన్నారు. ఈ మేరకు అవాస భరోసా కార్డులను అందజేశారు. ఇవే కాకుండా ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలను ప్రజలందరికి సహకారంతో నిర్వహిస్తానన్నారు. గ్రామంలోని ప్రజలందరికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందుతాయన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు రాజకీయాలకతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఎన్నికల సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

కట్టంగూర్, డిసెంబర్ 6, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలానికి విచ్చేసిన సెంట్రల్ ఫోర్స్ ఐడిపిబి పోర్స్ సిబ్బంది బుధవారం వారు వారి హెడ్‌క్వార్టర్స్‌కు బయలుదేరారు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కట్టంగూర్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ మండలవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో జరిగాయాని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సహకరించిన వారికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రాంమోహన్, పోలీస్‌సిబ్బంది బండారు సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాల్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మెన్ రజిని రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు సభ్యులు భాస్కర్, 2వ వార్డు సభ్యులు హనుమంతు, 4వ వార్డు సభ్యులు బత్తుల శ్రీను, 11వ వార్డు సభ్యులు ఎల్సోజు నరేష్, 15వ వార్డు సభ్యులు గిలకత్తుల ప్రియలత రాములుగౌడ్, మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఖదీర్, వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు

నాగారం 06 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలు ఎమ్మెల్యేగా గెలిస్తే నాగారం సిఎస్ఐ చర్చి ఎదుట 101 టెంకాయలు సమర్పిస్తానని నాగారం మండల కేంద్రానికి చెందిన ఎల్క కర్ణాకర్ ఎన్నికల ముందు మొక్కుకున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి ఎమ్మెల్యేగా మందుల సామేలు గెలుపొందడంతో బుధవారం మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చి ఎదుట ఎల్క కర్ణాకర్ 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును చెల్లించుకున్నాడు. ఈ కార్యక్రమంలో జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, భైరబోయిన మహేష్, కన్నెబోయిన నాగరాజు, అనంతుల వెంకటయ్య, కన్నెబోయిన వెంకన్న, మల్లయ్య, ప్రశాంత్, బాబు, సావిత్ర, సంతోష్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

